**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల ఆదివారం 12 జనవరి 2025 పేజీలు : 6 వెల : 2.00


## మార్చిలోపు ఆర్వోబీని పూర్తి చేయాలి




**మన వార్త** జమ్మికుంట ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణ పనుల్లో ఏళ్ల తరబడి జాప్యం జరగడమేందని ఆర్వోబీ నిర్మాణాన్ని పూర్తి చేయడంలో మీకెందుకు చేతకావడం లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం రైల్వే అధికారులతో సమీక్షా నిర్వహించారు. 2016లో స్టార్ట్ అయిన ఉప్పల్ ఆర్వోబీ రెండేళ్లలో పూర్తి చేయాల్సి ఉండగా ఇంకెన్నాళ్లు సాకులు చెబుతారని అన్నారు. మార్చిలోపు ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణాన్ని పూర్తి చేయాల్సిందేనని లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. కరీంనగర్ లోని తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణంలో అధికారుల అలసత్వం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంపైనా తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. భూసేకరణ సమస్య ఉందని రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు కూడా మంజూరు కావడం లేదని అధికారులు వివరించారు. ఇన్ని రోజులు ఈ సమస్యలు తన దృష్టికి ఎందుకు తీసుకరాలేదని అన్నారు. తక్షణమే రైల్వే శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. కరీంనగర్ రైల్వే స్టేషన్ ను ఆధునీకరించిమార్చిలోపు అందుబాటులోకి తీసుకొస్తున్నందున రైల్వే సిబ్బందిని అభినందించారు. కొత్తపల్లి- మనోహరాబాద్ రైల్వే నిర్మాణ పనులను 2027 నాటికి పూర్తి చేయనున్నట్లు చెప్పారు. 60 కోట్లతో చేపట్టిన కొత్తపల్లి రైల్వే స్టేషన్ పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. తీగలగుట్టపల్లి వద్ద రోడ్డు అధ్వాన్నంగా ఉండటంతో 36 లక్షల తో అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ నెల 11 నుంచి స్వదేశీ మేళా కరీంనగర్ సిటీ, వెలుగు: స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో వచ్చే నెల 11 నుంచి 16 వరకు అంబేద్కర్ స్టేడియంలో జరగనున్న స్వదేశీ మేళా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు శుక్రవారం సాయంత్రం ఎంపీ కార్యాలయంలో స్వదేశీ మేళా బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆత్మనిర్భర్ భారత్ లో భాగంగా పెద్ద ఎత్తున స్వదేశీ ఉత్పత్తులను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా స్వదేశీ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు .

## తెలంగాణలో కొత్త రేషన్ కార్డులపై సర్కార్ మరో కీలక నిర్ణయం




**మన వార్త** తెలంగాణలో కొత్త రేషన్ కార్డులపై మరో అప్‌డేట్ వచ్చింది. అస్సలు లేనివారికి కొత్త కార్డులు జారీ చేయడంతోపాటు ఇప్పటికే ఉన్న కార్డుల్లో ఫ్యామిలీ మెంబర్ల పేర్లను చేర్చాలని అభ్యర్థిస్తూ పెట్టుకున్న అప్లికేషన్లన సర్కారు ఆమోదించింది. దీంతో దాదాపు 30 లక్షల మందికి కొత్తగా రేషన్ అందనున్నట్లు తెలిసింది. కొత్తగా జారీ చేయునున్న కార్డులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ మంత్రి ఉత్తమ్ సంతకాలు ఉండనున్నాయి. తెలంగాణలో జనవరి 26 నుంచి నూతన రేషన్ కార్డ్స్ ఇవ్వనున్నారు. గతంలో ఉన్న పాత రేషన్‌కార్డులకు సంబంధించిన వివరాలను కూడా ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఇప్పటికే డేటాను సేకరించిన అధికారులు కార్డుల రూపకల్పనలో నిమగ్నమయ్యారు. కొత్త రేషన్‌కార్డుకు సంబంధించిన డిజైన్ ప్రక్రియకు ఇంకొంత సమయం పట్టే అవకాశముందని పౌరసరఫరాల అధికారులు తెలిపారు. కొత్త కార్డుల జారీకి అప్లికేషన్స్ తీసుకోవాల్సిన అవసరం తేదని అధికారులు చెబుతున్నారు మొన్నామధ్య జరిగిన సామాజిక, ఆర్థిక సర్వేలో పేదల డేటా ఉందని.. అందులోనే రేషన్ కార్డులు ఉన్నవారు, లేనివారి వివరాలు ఉందని వివరిస్తున్నారు. ఆ మేరకు అర్హుల లిస్ట్‌ను గ్రామ సభలు, బస్తీ సభల్లో పొందుపరచనున్నారు. కాగా తెలంగాణలో ప్రస్తుతం 89.96 లక్షల మందికి రేషన్? కార్డులున్నాయి. ఆ రేషన్ ?కార్డుల పరిధిలో 2.1 కోట్ల మంది ఉన్నారు. వైట్ రేషన్ కార్డు ఉన్నవారికి 6 కేజీల బియ్యం అందుతుంది. ఇందులో కేంద్రం నుంచి 5 కిలోలు ఇస్తుండగా, రాష్ట్రం నుంచి 1 కిలో ఇస్తుంది. అన్నపూర్ణ స్కీమ్ ?కింద ఉన్నవారికి 10 కిలోల బియ్యాన్ని రాష్ట్రం ఇస్తుండగా.. అంత్యోదయ కార్డులు ఉన్న 5.66 లక్షల మందికి కేంద్రం 35 కేజీల బియ్యం ఇస్తుంది.

## విషాదం నింపిన వినోదం

# ఒకరి మృతదేహం లభ్యం




**మన వార్త** హైదరాబాద్ నగరంలోని ముషీరాబాద్ ప్రాంతానికి చెందిన ఏడుగురు యువకులు ఈ రోజు ఉదయం కొండపోచమ్మ సాగర్‌కు పర్యటనకు వెళ్లారు. అందులో కొందరు రిజర్వాయర్ వద్దకు వెళ్లి ఈత కొడుతూ సెల్ఫీలు తీసుకునే ప్రయత్నం చేశారు. అయితే, ఈ క్రమంలో ఆ యువకులు డ్యామ్‌లోకి పడిపోయారు. అక్కడున్న స్థానికులు వారిని రక్షించేందుకు శక్తి వంచన లేకుండా ప్రయత్నించినప్పటికీ, ఐదుగురు యువకులు నీటిలో గల్లంతయ్యారు.. అయితే%ొ% మిగిలిన ఇద్దరిని సురక్షితంగా బయటకు తీసుకురాగలిగారు. అయితే.. తాజాగా గల్లంతైన ఐదుగురు యువకులలో ఒకరి మృతదేహం లభ్యమైందని అధికారులు తెలిపారు. మిగితా నలుగురి కోసం గాలింపు కొనసాగుతోంది. స్థానిక ఫైర్ డిపార్ట్మెంట్‌కి చెందిన ఓ రబ్బర్ బోట్ తో గాలింపు చర్యలు చేపట్టారు. గజ ఈతగాళ్ల తోనూ గాలింపు చర్యలు చేపట్టారు. %జీజదీ% లతో తీసిన లోతైన గుంతల్లో పడిపోయి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు అధికారులు. శామీర్ పేట్ లోని ఎన్డీఆర్ఎఫ్ టీమ్స్ కి సమాచారం అందించడంతో.. కొద్దిసేపటి క్రితం ఎన్డీఆర్ఎఫ్ టీమ్ బయల్దేరినట్లు తెలుస్తోంది. హైదారాబాద్ నుంచి కొండ పోచమ్మ రిజర్వాయర్ ప్రమాద స్థలానికి మృతుల పేరెంట్స్, బంధువులు చేరుకున్నారు. చీకటి పడే లోపు మృతదేహాలు వెలికి తీసేందుకు శతవిధాల ప్రయత్నిస్తున్నారు పోలీసులు, ఫైర్ సిబ్బంది. అయితే.. ఈ దారుణ ఘటనపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరితో ఫోన్‌లో మాట్లాడి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకున్నారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన యువకుల కుటుంబాలకు తన సానుభూతిని తెలియజేశారు. గాలింపు చర్యలను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అంతేకాదు, ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా రిజర్వాయర్ వద్ద పటిష్ట భద్రతా చర్యలను చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజల భద్రతకు సంబంధించిన అన్ని చర్యలు తీసుకోవాలని, ప్రాజెక్ట్ వద్ద ఎవరూ ఈతకు వెళ్లకుండా కఠిన నియమాలు అమలు చేయాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. ఈ ఘటన దృష్ట్యా, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా రిజర్వాయర్ ప్రాంతంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లను చేపట్టాలని మంత్రి పొన్నం అధికారులకు ఆదేశించారు. రిజర్వాయర్ వద్ద కఠిన నిబంధనలను అమలు చేయడంతో పాటు, సందర్శకుల తీరుపై నిరంతరం పర్యవేక్షణ అవసరమని సూచించారు. రిజర్వాయర్ ప్రాంతంలో అప్రమత్తంగా ఉండేందుకు పోలీసు సిబ్బందిని మోహరించాలని, ప్రమాదం ఎదురైనప్పుడు తక్షణ సహాయక చర్యలు చేపట్టేలా ఏర్పాట్లు చేయాలని మంత్రి కోరారు.

## కేసీఆర్ మళ్ళీ సీఎం కాబోతున్నారు...



**మన వార్త** హుజురాబాద్ నియోజకవర్గ రైతులకు ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీటిని అందించడంలో ప్రభుత్వం పక్షపాత ధోరణి అవలంబిస్తోందని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం హుజురాబాద్ మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇటీవల కాలంలో కాకతీయ కాలువ ద్వారా నీరు కొనసాగుతున్నప్పటికీ, డీబీఎం 16 ద్వారా హుజురాబాద్ రైతులకు నీరును అందించకుండా నిర్లక్ష్యం చూపుతున్నారని, ఇది అసహనానికి గురిచేస్తోందన్నారు. ఖమ్మం కోసం నీటిని తరలిస్తూ తమ నియోజకవర్గాన్ని విస్మరిస్తున్నారని ఆయన విమర్శించారు. అవసరమైతే కాలువ షెటర్లను పగులగొట్టి రైతులకు నీటిని అందిస్తానని ఆయన హెచ్చరించారు. తాను పోలీసులకు వ్యతిరేకం కాదని, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేకమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రజలకు అందించేవరకు పోరాటం కొనసాగిస్తానని, హుజురాబాద్ ప్రజల కోసం ఎన్ని కేసులు పెట్టినా వెనక్కు తగ్గేదిలేదని స్పష్టం చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి పథకం ద్వారా ఆడపిల్లలకు రూ. 1,16,000 అందజేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అయితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో రూ. 1 లక్షతో పాటు తులం బంగారం ఇస్తామన్న హామీని నెరవేర్చలేదని మండిపడ్డారు. గత ప్రభుత్వంలోని సుఖ ప్రసవాల ప్రోత్సాహ పథకాన్ని ఉదహరిస్తూ, ఆడపిల్ల పుట్టినప్పుడు రూ. 13,000, మగపిల్ల పుట్టినప్పుడు రూ. 12,000 అందించి, తల్లి బిడ్డలను అంబులెన్స్ ద్వారా ఇంటి వరకు తీసుకెళ్తారని గుర్తు చేశారు. కేసీఆర్ మళ్ళీ సీఎం కాబోతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ గందే రాధిక, తహసీల్దార్ కనకయ్య, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## వరంగల్ లో ఆన్ లైన్ బెట్టింగ్‌తో

# మరో యువకుడు బలి



**మన వార్త** వరంగల్ జిల్లాలో ఆన్ లైన్ బెట్టింగ్ తో మరో యువకుడు బలి అయ్యాడు. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో అనే లైశెట్టి రాజు కుమార్ (26) అనే యువకుడు. ఆన్ లైన్ బెట్టింగులో సుమారు 30 లక్షల రూపాయలు పోగొట్టుకోవడంతో మనస్తాపం చెంది ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. లైశెట్టి భాగ్యలక్ష్మి- కుమారస్వామిల మూడవ కొడుకు చెందిన రాజు కుమార్. అయితే, డిగ్రీ పూర్తి చేసుకొని పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న అతడు. ఆన్ లైన్ బెట్టింగు అలవాటు పడ్డాడు. గత వారం రోజుల నుంచి 4 లక్షల రూపాయలు కావాలని తండ్రిని రాజు కుమార్ వేధిస్తున్నాడు. అయితే, లైశెట్టి రాజు కుమార్ కు తండ్రి డబ్బులు ఇవ్వకపోవడంతో పలుమార్లు ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. ఉదయం ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లిన తండ్రి. లక్షల్లో డబ్బులు పోగొట్టుకున్న యువకుడు మనస్థాపనతో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇక, తండ్రి ఇంటికి వచ్చి చూసేసరికి విగతజీవిగా కనిపించిన కొడుకును చూసి కన్నీరుమున్నిరు అవుతున్నారు. ఈ ఘటనపై పోలీసులకు సమాచారం అందించడంతో వచ్చి కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నారు.

# క్రీడాకారులకు దుస్తుల పంపిణీ..

**–మాజీ సర్పంచ్ బిలమీది పరశురాం...**



**ఇల్లంతకుంట జనవరి 11 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్ పేట గ్రామంలో క్రీడాకారులందరికీ గ్రామ మాజీ సర్పంచ్ బిలమీది పర్శరాం క్రికెట్ దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పర్శరాం మాట్లాడుతూ రహీంఖాన్ పేట గ్రామం యువత స్పోర్ట్స్ లో ముందస్తు ఉండి పోలీస్ శాఖ ఉద్యోగాలతో ఎంతో మంది యువత ముందున్నారని ఇప్పటికే గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చారని ఆనందం వ్యక్తం చేశారు. ఇలాగే గ్రామానికి మంచి పేరు తీసుకువస్తూ యువత ఇంకా ముందుకు వెళ్లాలని క్రీడాకారులకు ఏదేని సమస్యలున్న తన దృష్టికి తీసుకువస్తే యువతకి ఎల్లప్పుడూ నా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

## సొంత నిధులతో వాకింగ్ ట్రాక్ మరమ్మతులు చేపడుతున్న కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు



**కూకట్పల్లి జనవరి 11 (మన వార్తా ప్రతినిధి)** కూకట్పల్లి కాలనీ 3వ ఫేసు రమ్య గ్రౌండ్ లో పాడైపోయిన వాకింగ్ ట్రాక్ ను తమ స్వంత ఖర్చుతో పునర్ నిర్మిస్తున్నారు కూకట్పల్లి 114 డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్పల్లి కాలనీ 114 డివిజన్ పరిధిలో ఉన్న మూడో ఫేసు రమ్య గ్రౌండ్లో వాకింగ్ ట్రాక్ వేసి సుమారుగా 15 సంవత్సరములు దాటిపోయింది ఆ వాకింగ్ ట్రాకు పాడైపోయి వాకింగ్ చేయటానికి వీలు లేకుండా మట్టి పెరుగుపోయి ఉన్నందున ఆ వాకింగ్ ట్రాక్ ను పునర్ నిర్మించి ఉపయోగకరంగా చేయండి అని కాలనీ వాసులు కార్పొరేటర్ గారి వద్దకు వెళ్లి చెప్పటం జరిగినది. కార్పొరేటర్ వెంటనే స్పందించి వాకింగ్ ట్రాక్ ని పరిశీలించి వారు తమ సొంత ఖర్చులతో నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగింది. కాలనీ వాసులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ కమిటీ సభ్యులు కట్టా నరసింగరావు, కాముని నర్సింహారెడ్డి, వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, జాలారి శివ, నారాయణ రావు, రవీందర్ రెడ్డి, కొండారెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## మన వార్త క్యాలండర్ ఆవిష్కరించిన గజ్వేల్ సిఐ బి సైదా



**గజ్వేల్ జనవరి 11(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పోలీస్ స్టేషన్లో శనివారం గజ్వేల్ సిఐ బి సైదా చేతుల మీదుగా మన వార్త 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ బి సైదా మాట్లాడుతూ ఎప్పటికప్పుడు వార్తలను అందిస్తున్న జర్నలిస్టుల సేవలు మరువలేనివని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేసే జర్నలిస్టు అని అన్నారు.

## ప్రజల పక్షాన వార్తలు రాసే పత్రిక మన వార్త దిన పత్రిక



**– ప్రజా సమస్యల పరిష్కారం కోసం జర్నలిస్ట్ లు పని చెయ్యాలి...**

**– మన వార్త దినవత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ...**

**హసన్ పర్తి జనవరి 11(మన వార్త ప్రతినిధి) :** సమాజం లో జర్నలిస్ట్ ల పాత్ర కీలకమని హసన్ పర్తి సిఐ వి. చేరాలు అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో మన వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వెలువడే ప్రతి విషయాలను ప్రజలకు చేరవేస్తూ నిత్యం ప్రజల కోసం నిరంతరం ప్రజాసేవలో ప్రజల పక్షానఉండే వారే జర్నలిస్ట్ లు అని అన్నారు. మనవార్త యజమాన్యానికి ఈ సందర్బంగా అభినందనలు తెలిపారు . ఈ కార్యక్రమంలో హసన్ పర్తి ఎస్సై డి. దేవేందర్, పోలీస్ సిబ్బంది. మాదిగ జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షులు సందెల రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముడి ఆశ్శీస్సులు అందరికీ సంపూర్ణంగా ఉండాలి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్. జనవరి 11. మన వార్త ప్రతినిధి** శ్రీరాముడి ఆశ్శీస్సులు అందరికీ సంపూర్ణంగా ఉండాలి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. అయోధ్యలో బాల రాముడి విగ్రహావిష్కరణ ప్రతిష్ఠ జరిగి సంవత్సరం అవుతున్న సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణం లోని పాత గంజి లో హైందవ శక్తి సేవ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరామ కళ్యాణ మహెూత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై శ్రరాముడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హైదవ శక్తి సేవ సంస్థ సేవలు అమోఘం అని కొనియాడారు. ఆధ్యాత్మిక చింతన నేటి సమాజంలో మనిషికి ఎంతో అవసరమని ఆయన అన్నారు. శ్రీరాముడి వేషధారణ లో చిన్నారులు కనువిందు చేశారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, కమల్ కేషవ్, శ్రీనివాసులు, శివకుమార్, సంతోష్ కుమార్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నర్సయ్య గౌడ్ సేవలకు నంది పురస్కారం



**గంభీరావుపేట జనవరి 11 మన వార్త( ప్రతినిధి )**తెలుగు వెలుగు సాహితి కళావేదిక ఆధ్వర్యంలోహైదరాబాద్ లో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను పరిష్కరించుకొని విశిష్ట సేవలకు గుర్తింపుగాతెలుగు వెలుగు నంది జాతీయ అవార్డును త్యాగరాయగాన కళ నిలయము నందు రాజన్న సిరిసిల్లకు చెందిన గంభీరావుపేట గ్రామవాసి మల్లు నర్సయ్య గౌడ్ విశిష్ట సేవలకు గుర్తింపుగా బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు గత 46 సంవత్సరాల నుంచి చేస్తున్నటువంటి విశిష్ట వివిధ రకాల సేవలను ప్రశంసిస్తూ ఈ సేవా రంగంలో ఇంకా ఉత్సాహంగా ఇంకా స్ఫూర్తిదాయకంగా సమాజానికి సేవలు కొనసాగింపుగా ఉండాలని అటువంటి ఉద్దేశం కొద్దీ అనేక సాహితీ సాంస్కృతిక విద్యా వైద్య కళా సేవా రంగాల్లో ఎన్విరామంగా స్వచ్ఛందంగా నిర్వహిస్తున్నటువంటి ప్రత్యేకమైనటువంటి సేవలకు ప్రశంసగా ఈ బహుమతి పొందడం ఆనందంగా ఉందని సందర్భంగా నంది అవార్డు గ్రహీత నర్సయ్య గౌడ్ అన్నారు. జాతీయస్థాయి నంది అవార్డు పొందడానికి సహకరించిన నా మిత్రులకు శ్రేయోభిలాషులకు ఆత్మీయులకు పేరుపేరునా హృదయపూర్వకంగా ధన్యవాదాలు నర్సయ్య గౌడ్ తెలియజేశారు.

## శుక్రవారం రోజున ముక్కోటి వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని శ్రీ మంటప హనుమాన్ దేవాలయం వద్ద భజన కార్యక్రమం ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ జనవరి 11 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్రవారం రోజున శ్రీ మంటపం హనుమాన్ దేవాలయం వద్ద భజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి వేములవాడ నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ కి శ్రీ మంటప హనుమాన్ భజన మండలి అధ్యక్షులు కటకం నాగరాజు మరియు ప్రధాన కార్యదర్శి గుండా అశోక్ కోశాధికారి ఉప్పలంచ సత్యనారాయణ భజన మండలి బృందం అందరూ కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసు ని ఘనముగా సన్మానించారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా నాలుగవ భజన పుస్తక ఆవిష్కరణ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ భజన పుస్తక ఆవిష్కరణ మరియు పూజా కార్యక్రమం చేసి ఆవిష్కరించారు. శ్రీ మంటపహనుమాన్ భజన మండలి అధ్యక్షులు కటకం నాగరాజు మాట్లాడుతూ 13 సంవత్సరముల క్రితం ఇట్టి భజన కార్యక్రమానికి నాంది పలికినటువంటి శ్రీ రంగ ఆనందం చందుర్తి మరియు అప్పుడు భజన కార్యక్రమాన్ని ప్రారంభించినటువంటి శ్రీ ఏగిన మురళి మరియు ఏగిన మారుతి మరియు మామిండ్ల పెంటయ్య ని గుర్తు చేశారు ఈ భజన కార్యక్రమంలో పెద్ద ఎత్తున వేములవాడ పట్టణ వైశ్య సంఘం నాయకులు ఆర్యవైశ్య మహిళలు మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బుస దశరథం, వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సిద్ధంశెట్టి వేణు, వేములవాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చీకోటి నాగరాజు, వేములవాడ పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు భాశెట్టి రవీందర్ ,చకినాల అశోక్, నూకల శ్రీనివాస్, మామిళ్ల వెంకటేష్ గారు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు పప్పుల కిష్టయ్య కంటాల హనుమాండ్లు గారు మరియు చీకోటి అశోక్ గారు రామిని శ్రీనివాస్ చిట్టిమల్ల పవన్ ఛేపూరి సురేష్, చింతానందం, పోకల రాజేందర్, చేపూరి సత్తయ్య, లైన్స్ క్లబ్ వేములవాడ అధ్యక్షులు కటకం శ్రీనివాస్,



బొమ్మ శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త అనిల్, గజవాడ నాగరాజు, దైత సతీష్ మరియు వేములవాడ వైశ్య సంఘం నాయకులు మరియు భజన మండలి సభ్యులు ఆర్యవైశ్య మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు భజన కార్యక్రమానికి విచ్చేసినటువంటి మహిళలందరికీ వేములవాడ సుమంగళి షాపింగ్ మాల్ వారి భాగస్వాములు పసుపు కుంకుమ కనుములు అందజేశారు ఇట్టి కార్యక్రమానికి సహకరించిన దాతలు అందరికీ అధ్యక్షులు కటుకం నాగరాజు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేసినారు.

## దేశంలో బలమైన విప్లవ కార్మిక ఉద్యమం నిర్మిద్దాం....



**–ఈనెల 18 న కొత్తగూడెంలో జరిగే ఐ ఎఫ్ టి యు విలీన సభను జయప్రదం చేయాలని పోస్టర్స్ ఆవిష్కరణ...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 11( మన వార్తా ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్ )**భారతదేశంలో బలమైన విప్లవ కార్మిక ఉద్యమం నిర్మించాలని ఆ వైపుగా విస్తరణ కై విప్లవ కార్మిక సంఘాల ఐక్యం కావాల్సిన అవసరం ఉందని కోరుతూ భావించి ఈ నెల 18 న కొత్తగూడెం లో కొత్తగూడెం క్లబ్ లో జరుగు ఐఎఫ్టియు విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ ఈరోజు కొత్తగూడెం రైటర్ బస్తీ లోని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) కార్యాలయం నందు ఈరోజు జిల్లా కమిటీ సమావేశం ఐ ఎఫ్ టి యు కార్యదర్శి కామ్రేడ్ రాసుద్దీన్ అధ్యక్షతన జరిగింది అనంతరం పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమమును ఉద్దేశించి ఐఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే సీతారామయ్యలిమాట్లాడుతూ దేశ కార్మిక వర్గం ఎదుర్కొంటున్న తీవ్ర సవాళ్లు కార్మిక వర్గాన్ని తమ మౌలిక సమస్యలపై సమరశీల పోరాటాలని నీరు కారుస్తూ సంస్కరణ వాదం, ఆర్థికవాద పోరాటాలకే పరిమితం చేసిందని అందుకు ప్రత్యామ్నాయంగా కార్మిక వర్గం ఐక్యం కావాల్సిన అవసరం ఉందని అందులో భాగంగానే దేశంలోని ఐ ఎఫ్ టీ యు లు విలీనం అవుతున్నాయని బలమైన విప్లవ కార్మిక సంఘంగా నిర్మించబోతున్నామని వారన్నారు. దేశంలో ఫాసిజం ప్రమాదం పెరుగుతుంది ఆర్ఎస్ఎస్ మార్గ నిర్దేశంలో దళారి వర్గం కేంద్రమైన బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గాన్ని మొత్తం 44 లేబర్ కోడ్ లను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ గా చేసి కార్మిక హక్కులను కాల కాలరాస్తుందని అందులో భాగంగానే ఈరోజు యూనియన్ల రద్దు కై కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుందని వారు అన్నారు. ఒక గుర్తింపు సంఘమే యూనియన్ గా ఈ ప్రభుత్వాలు గుర్తించే విధంగా చట్టాలను తయారు చేస్తున్నారని వారన్నారు. మరొకవైపు ప్రశ్నించే సంఘాలను, జాతీయ అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు పి ప్రసాద్ టి శ్రీనివాస్ ఎం శ్రీనివాస్ ఆర్ జనార్ధన్ బి ప్రదీప్, రాష్ట్ర అధ్యక్షులు అనురాధ, ఐ కృష్ణ, రాష్ట్ర కార్యదర్శులు ఎం శ్రీనివాస్ ఆర్ జనార్దన్ లు పాల్గొంటారనివారన్నారు. కార్మికులు కర్షకులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనివారుపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జిల్లా ఉపాధ్యక్షులు గౌని నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి ఎన్ సంజీవ్, కోశాధికారి మోతుకూరి మల్లికార్జునరావు, జిల్లా కమిటీ నాయకులు యసారపు వెంకన్న, వాసు, శరత్, గడ్డం నగేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జన్ను రాఘవులు ఆశయాలను కొనసాగించండి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్. జనవరి 11. మన వార్త ప్రతినిధి** :జన్ను రాఘవులు ఆశయాలను కొనసాగించండి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రొఫెసర్ జన్ను రాఘవులు జ్ఞాపకార్థం వారి సతీమణి ప్రభుత్వ డైట్ కళాశాల లో ప్రిన్సిపాల్ బ్లాక్ పునర్నిర్మాణం చేయించారు. పునర్నిర్మాణం చేసిన ప్రిన్సిపాల్ బ్లాక్ రూం ను ఆయన ప్రారంభించి, అనంతరం మాట్లాడుతూ మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. రాఘవులు పేరు పదికాలాల పాటు నిలిచే విధంగా, ఆయన విద్యాభివృద్ధి కి చేసిన సేవను కొనసాగింపుగా వారి పేరుతో ప్రతి సంవత్సరం కొందరిని గురించి ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానిస్తే వారి స్ఫూర్తిని పొంది వారు కూడా విద్యాభివృద్ధి కి కృషి చేస్తారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, డైట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహ్మద్ మెరజుల్లా ఖాన్, క్రిష్టియన్ మైనారిటీ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామ్యూల్ దాసరి, జన్న రాఘవులు సతీమణి పుష్పలత, , కుమారులు జన్ను విశ్వనాథ్, జన్ను అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వెయ్యి గొంతులు లక్ష డప్పుల జిల్లా సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేద్దాం



**-ఏం ఆర్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిళ్ల రాజు మాదిగ...**

**కమలాపూర్ జనవరి 11(మనవార్త ప్రతినిధి కళ్యాణ్)**హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ముత్యాల రమేష్ మాదిగ ఆధ్వర్యంలో 19న జరిగే వెయ్యి గొంతులు లక్ష డబ్బులు, జిల్లా సన్నాహక సమావేశానికి మద్దతుగా ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిల్ల రాజు మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు చిలువేరు సంపత్ మాదిగ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో జరిగే సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నారని తెలిపారు. ఫిబ్రవరి 7న ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాదులో జరిగే వెయ్యి గొంతులు లక్ష డబ్బులు కార్యక్రమానికి మద్దతుగా హనుమకొండ జిల్లా సన్నహాక కార్యక్రమానికి హాజరవుతున్నారని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని ప్రభుత్వానికి మాదిగల ఆవేదన తెలియజేయాలనే ఉద్దేశంతో జిల్లా సన్నాక పోరాట ప్రదర్శన నిర్వహిస్తున్నామని తెలిపారు. మాదిగల ఉద్యమం చివరి అంకానికి చేరుకున్నదని విజయం సాధించడం మన ముందున్న లక్ష్యం అని అది త్వరలో నెరవేరుతుందని అన్నారు. జిల్లాలోని ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు మాదిగ దండోరా నాయకులు డప్పు కళాకారులు మాదిగ ప్రజలు ఉద్యమకారులు అధిక సంఖ్యలో మాదిగ సోదరులు డప్పులతో లతో వచ్చి నైపుణ్యత ప్రదర్శించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా కార్యదర్శి శనిగరపు మాదిగ, జిల్లా నాయకులు నదునూరి ప్రసాద్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు ఇనుముల చంద్రమౌళి, మండల ప్రధాన కార్యదర్శి ఇసంపల్లి రమేష్ మాదిగ, మండల నాయకులు ఇసంపల్లి ప్రభాకర్ మాదిగ, నాయకులు కోడేటి మొగిలి మాదిగ, ఆకునూరి సారంగం మాదిగ, అంకిల రాజమల్లు మాదిగ, రామంచ దేవానందం మాదిగ, కొయ్యడ రాములు మాదిగ, అంబటి భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## నర్సయ్య గౌడ్ సేవలకు నంది పురస్కారం



**గంభీరావుపేట జనవరి 11 మన వార్త( ప్రతినిధి )**తెలుగు వెలుగు సాహితి కళావేదిక ఆధ్వర్యంలోహైదరాబాద్ లో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను పరిష్కరించుకొని విశిష్ట సేవలకు గుర్తింపుగాతెలుగు వెలుగు నంది జాతీయ అవార్డును త్యాగరాయగాన కళ నిలయము నందు రాజన్న సిరిసిల్లకు చెందిన గంభీరావుపేట గ్రామవాసి మల్లు నర్సయ్య గౌడ్ విశిష్ట సేవలకు గుర్తింపుగా బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు గత 46 సంవత్సరాల నుంచి చేస్తున్నటువంటి విశిష్ట వివిధ రకాల సేవలను ప్రశంసిస్తూ ఈ సేవా రంగంలో ఇంకా ఉత్సాహంగా ఇంకా స్ఫూర్తిదాయకంగా సమాజానికి సేవలు కొనసాగింపుగా ఉండాలని అటువంటి ఉద్దేశం కొద్దీ ఈ నంది అవార్డును బౌకరిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనేక సాహితీ సాంస్కృతిక విద్యా వైద్య కళా సేవా రంగాల్లో ఎన్విరామంగా స్వచ్ఛందంగా నిర్వహిస్తున్నటువంటి ప్రత్యేకమైనటువంటి సేవలకు ప్రశంసగా ఈ బహుమతి పొందడం ఆనందంగా ఉందని సందర్భంగా నంది అవార్డు గ్రహీత నర్సయ్య గౌడ్ అన్నారు. జాతీయస్థాయి నంది అవార్డు పొందడానికి సహకరించిన నా మిత్రులకు శ్రేయోభిలాషులకు ఆత్మీయులకు పేరుపేరునా హృదయపూర్వకంగా ధన్యవాదాలు నర్సయ్య గౌడ్ తెలియజేశారు.

## జాతీయ బీసీ యువజన విభాగం గంభీరావుపేట మండలం కమిటీ నియామకం



**గంభీరావుపేట జనవరి 11 మన వార్త (ప్రతినిధి )**జాతీయ బిసి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు దండు వినోద్ గంభీరావుపేట్ మండల కమిటీ నియమిస్తూ ప్రకటన విడుదల చేశారు. మండల అధ్యక్షులుగా లింగన్నపేట గ్రామానికి చెందిన మోతే వెంకటస్వామి, ఉపాధ్యక్షులుగా కొత్తపెల్లి గ్రామానికి చెందిన పెద్దూరి గణేష్, ప్రధాన కార్యదర్శిగా గంభీరావుపేట గ్రామానికి చెందిన దేశెట్టి రాజశేఖర్, కార్యదర్శిగా తోకల రవి, సహాయ కార్యదర్శిగా పుల్లూరి సంతోష్, కోశాధికారిగా బిందె శివశంకర్, కార్యవర్గ సభ్యునిగా ఎర్ర సంతోష్ ను నియమించారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి మండలం గౌరవ అధ్యక్షులు ఎగుర్ల ప్రశాంత్ మరియు కొండ్రాపేట మండల ప్రధాన కార్యదర్శి నాగర్ల మధు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెరుల ఆశాజ్యోతి "వడ్డే ఓబన్న



**-మహనీయుల చరిత్ర మరుగునపడొద్దు:ఎమ్మెల్యే కవ్వంపల్లి...**

**శంకరపట్నం:జనవరి11(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**స్వాతంత్ర్య సమరయోధుడు, వడ్డెరుల ఆశాజ్యోతి వడ్డే ఓబన్న త్యాగాలు భావి తరాలకు స్ఫూర్తినిచ్చేలా ఆ మహనీయుడి చరితకు ప్రాచుర్యం కల్పించాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు,మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.శనివారం శంకరపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వడ్డే ఓబన్న చిత్రపటానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ..10 వేల మందితో సైన్యం ఏర్పాటు చేసుకొని బ్రిటీష్ సైన్యంతో పోరాడిన చరిత్ర ఓబన్నకు ఉండన్నారు. స్వేచ్ఛ, సమానత్వం కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి ఓబన్న అని కీర్తించారు. ఓబన్న వీరగాధను,చరిత్రను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. దేశం కోసం,జాతుల విముక్తి కోసం ఉద్యమించిన మహనీయులు ఎంతో మంది ఉన్నారని, అయితే వారికి సంబంధించిన చరిత్రను భావితరాలకు అందించక పోవడం వల్ల వారు తగిన ప్రాచుర్యం పొందలేకపోతున్నారన్నారు. ఆనాటి ఉద్యమకారుల చరిత్రను ప్రతీ ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వడ్డే కులస్తుల సామాజిక ఆర్థిక స్థితిగతులు మెరుగు పర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతున్న దని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి చెప్పారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి,వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు బొంత సమ్మయ్య,గౌరవ అధ్యక్షుడు మంజుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చల్ల రాజ్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి గండికోట రవి,జిల్లా అధికార ప్రతినిధి కల్లూరి సంతోష్ కుమార్,మంజుల రమేష్ ప్రచార కార్యదర్శి కొమ్ము రాజుల మహేష్,సభ్యులు చల్ల రాజు,కల్లూరి ఓదెలు,శివరాత్రి శ్రీనివాస్,బోదాసు కొమురయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు తరాలకు ఓబన్న వీర గాధ ను అందించాలి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**-5 మంది వడ్డెర విద్యార్థులకు ఉచితంగా సివిల్ ఇంజినీరింగ్ చదివిస్తా...**
**-కుల వృత్తే కాదు కాంట్రాక్టర్లుగా ఎదగాలి...**

**మహబూబ్ నగర్. జనవరి 11. మన వార్త ప్రతినిధి :** భవిష్యత్తు తరాలకు వడ్డే ఓబన్న వీర గాధ అందించాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వడ్డెర ఓబన్న 218 వ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్ లో వారి విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్లలో అధికారికంగా వడ్డే ఓబన్న జయంతి నిర్వహించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది ఆయన గుర్తు చేశారు. బహుజన యుద్ధ వీరుల సహస గాధలను మనం స్మరించుకోవాలని వారు ప్రజలకోసం చేసిన త్యాగాలను సదా గుర్తుంచుకోవాలి అని ఆయన చెప్పారు. వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా సివిల్ ఇంజనీరింగ్ లో 5 మంది విద్యార్థులకు ఉచితంగా చదువు చెప్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు. మహబూబ్ నగర్ అభివృద్ధి కి పునాది రాయి వేసిన వడ్డెర జాతి అభ్యున్నతికి అండగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజలకు మేము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నామని చెప్పారు. మున్సిపాలిటీ నుంచి ఈ యొక్క విగ్రహం ఏర్పాటు కోసం 5 లక్షల రూపాయలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, డిసిసి కార్యదర్శి టంకర కృష్ణయ్య, పట్టణ క్రిస్టియన్ మైనారిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామ్యూల్ దాసరి, మైనారిటీ నాయకులు ఫయాజ్ నాయకులు వడ్డెర సంఘం అధ్యక్షులు పిట్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక వికాసానికి దోహదం చేస్తాయి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్. జనవరి 11. మన వార్త ప్రతినిధి :** క్రీడలు మానసిక వికాసానికి దోహదపడతాయని, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా క్రీడా మైదానం లో జరుగుతున్న 68 వ ఎస్జిఎఫ్ఐ నేషనల్ హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ రెండో రోజు ఆటలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలని తెలిపారు. జాతీయ స్థాయిలో హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు మహబూబ్ నగర్ వేదిక కావడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. అనంతరం వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులకు కల్పిస్తున్న వసతులను పరిశీలించారు. క్రీడాకారులకు కావాల్సిన అత్యవసర అవసరాలను, ఏర్పాట్లు ఏవైనా ఉంటే వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను మరియు నిర్వాహకులకు ఆదేశించారు. క్రీడాకారులతో మాట్లాడి ఏర్పాట్లపైన ఆరా తీశారు. క్రీడాకారులందరిని ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు సామ్యూల్ దాసరి, ప్రవీణ్ కుమార్ హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు పి.రజినీకాంత్ రెడ్డి, కార్యదర్శి డాక్టర్ . మహ్మద్ జియోద్దీన్ , డాక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతాలను కలుపుకొని కొత్తగూడెం కార్పొరేషన్ చేసే ఆలోచన విరమించుకోవాలి



**-సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సభావత్ శ్రీనివాస్ నాయక్...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 11 ( మన వార్త ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్)** కొత్తగూడెం పట్టణ కేంద్రం శనివారం జరిగిన సేవాలాల్ సేన ముఖ్య నాయకులు సమావేశం లో వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాస నాయక్ మాట్లాడుతూ. కొత్తగూడెం పరిధిలోని రామవరం పాల్వంచ ఏజెన్సీ ప్రాంతం, సుజాతనగర్ మండల పరిధిలోని ఏడు గ్రామపంచాయతీ లను కలుపుతూ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం మమ్మాటికి గిరిజన హక్కులను, హరించడమే అవుతుందని వారు చెప్పారు. ఏజెన్సీ ప్రాంతాలలో మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే గిరిజనులకు రావాల్సిన ఫలాలు, హక్కులు, చట్టాలు నీరు గారే ప్రమాదం ఉందన్నారు, కార్పొరేషన్ వ్యవస్థకు కార్పొరేట్ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లబ్ది చేకూరే విధంగా ఈ ఏర్పాటు ఉందని ఆయన ధ్వజమెత్తారు. గిరిజన చట్టాలు హక్కులను కాలరాసే విధంగా మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల 1/70 పిసా చట్టాల పరిరక్షణ ప్రశ్నార్థకంగా మారుతుందని, ఉపాధి గ్రామీణ పథకం గిరిజనులు, రియల్ ఎస్టేట్ , కార్పొరేట్ శక్తులతో గిరిజనేత రూల మెప్పు కోసమే కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు తెరమీదకు తీసు కోస్తున్నారని చెప్పారు. దీన్ని తిప్పి కొట్టడానికి ఈనెల 20న సేవాలాల్ సేన ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమానికి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు గుగులోత్ బద్రు నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ శ్రీనివాస్ నాయక్. విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు నాగేష్. సేవాలాల్ సేన సుజాతనగర్ మండల అధ్యక్షులు రమేష్ నాయక్ వంశీ రాథోడ్, రాజా నాయక్ వీరేందర్ నాయక్ వినోద్ నాయక్ ప్రశాంత్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## మిడియేషన్ లో శిక్షణ పొందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు న్యాయవాదులకు
## సర్టిఫికెట్లు అందించిన తెలంగాణ హై కోర్టు జడ్జిలు



**-ట్రైని మిడియేటర్స్ గా అడపాల పార్వతి, మహమ్మద్ సాదిక్ పాషా..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 11 ( మన వార్త ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్ )**భారత సుప్రీంకోర్టు ఆదేశాలతో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మిడియేషన్ %c% ఆర్బిటేషన్ సెంటర్ వారి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లోని తెలంగాణ జుడిషియల్ అకాడమీ లో జరిగిన ఐదు రోజుల ట్రెనింగ్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు నుండి ప్రాతినిధ్యం వహించి మిడియేషన్ లో శిక్షణ పొందిన న్యాయవాదులు అడపాల పార్వతి, మహమ్మద్ సాదిక్ పాషా, లకు ట్రెనింగ్ అనంతరం జుడిషియల్ అకాడమీ లో జరిగిన కార్యక్రమంలో ట్రైని మిడియేటర్స్ గా సర్టిఫికెట్లు అందించిన తెలంగాణ జుడిషియల్ అకాడమీ ప్రెసిడెంట్, హై కోర్టు జస్టిస్ పి.సామ్ కోశి, తెలంగాణ మిడియేషన్ మరియు ఆర్బిటేషన్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ అధ్యక్షులు హైకోర్టు జస్టిస్ కే.లక్ష్మణ్ , తెలంగాణ మిడియేషన్ మరియు ఆర్బిటేషన్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సభ్యులు హైకోర్టు జస్టిస్ జె. శ్రీనివాస్ రావు. ఈ సందర్భంగా కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ఇరువురు న్యాయవాలకు అభినందనలు తెలియజేశారు.

## పెద్దలింగాపూర్ లో ఆరోగ్య కేంద్ర భవనం ప్రారంభం



**-పాల్గొన్న కేంద్రమంత్రి బండి సంజయ్,ఎమ్మెల్యే కవ్వంపల్లి...**

**ఇల్లంతకుంట జనవరి: 11 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనానికి శనివారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తో కలిసి మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి.రాఘవరెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు చైతన్య-మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊట్కూరి వెంకట రమణ రెడ్డి, పసుల వెంకటి, అనంతగిరి వినయ్, రాజేందర్ రెడ్డి, ఆనంద్ రెడ్డి తో పాటు పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ భవనానికి ఎమ్మెల్యే భూమి పూజ



**శంకరపట్నం:జనవరి11(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**మానకొండూర్ నియోజకవర్గంలో కొత్తగా ఏర్పాటైన గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు నిర్మిస్తున్నామని మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం శంకరపట్నం మండలం గొల్లపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద రూ.20 లక్షల రూపాయలతో నిర్మించతల పెట్టిన పంచాయతీ భవనం పనులకు ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రతి గ్రామ పంచాయతీకి సొంత భవనం ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని,అందుకు అనుగుణంగా మానకొండూర్ నియోజకవర్గంలోని కొత్త గ్రామ పంచాయతీ కార్యాలయాలకు కొత్త భవనాల నిర్మాణాలకు పూనుకున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి,ఎంపీడీవో జి. కృష్ణప్రసాద్,పంచాయతీరాజ్ డీఈ రవి ప్రసాద్, పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బస్వయ్యగౌడ్, కొత్తగట్టు మత్స్యగిరీంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, హుజూరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడెపు అజయ్,అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎండి షారుక్, గొల్లపల్లి మాజీ సర్పంచ్ రజిత-తిరుపతి,పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్,పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మచ్చయ్య,వివిధ గ్రామాల అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో కేపీఎల్ 6 క్రికెట్ టోర్నమెంట్



**- గ్రామ యువత అవకాశాన్ని వినియోగించుకోవాలి...**

**- ఆదర్శ యూత్ సెక్రెటరీ బొంగోని అభిలాష్ గౌడ్...**

**శంకరపట్నం:జనవరి11(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

సంక్రాంతి సెలవులు పురస్కరించుకొని శంకరపట్నం మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో 10 రోజులపాటు క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమంలో విజేతలకు బహుమతులు బొంగోని తిరుపతి గౌడ్ ప్రకటించాడు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీనియర్ క్రీడాకారులు గాజుల శ్రీనివాస్ , గుర్రం శ్రీనివాస్,వంగోజు సంపత్,మొహిన్,గుర్రం శ్రీకాంత్ గౌడ్,సముద్రాల సంపత్,బొంగొని చంద్రమౌళి,వెంకటేష్,సుధీర్. వంశి గుర్రం,ఆదర్శ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి ఛతకం చెక్కు అందజేసిన మార్కెట్ కమిటీ చైర్మన్...



**సైదాపూర్ జనవరి:-11(మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**

ప్రభుత్వం ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మి ఛతకం రాష్ట్రంలో ఆడపిల్ల తల్లిదండ్రుల కళ్లల్లో ఆనందం నింపుతుంది. ఇందులో భాగంగానే శనివారం రోజు తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి నియోజకవర్గ పొన్నం ప్రభాకర్ ఆదేశానుసారం వెంకటేశ్వర్లపల్లి గ్రామంలోని అలుగు ఐలయ్య కూతురు కి కల్యాణ లక్ష్మి చెక్కును మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ అందించి మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక మంది పేద ప్రజల తరుపున ఈ పథకం వారి కుటుంబం లో అనందం నింపుతుందని , కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పేద ప్రజల అభ్యున్నతికి పాదు పడుతుందని వారు తెలిపారు. నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి అని వారు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాషబోయిన సంపత్ , ఎర్రల శ్రీనివాస్ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ పాండురంగ భజన మందిరంలో ధనుర్మాస కూడారై ఉత్సవాలు



భద్రాద్రి కొత్తగూడెంలోని 35 వార్డులో గల శ్రీ పాండురంగ భజన మందిరంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఈరోజు కూడారై కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా 108 గంగాళ లలో పరమాన్నం ప్రసాదం స్వామి వారికి నైవేద్యంగా సమర్పించి భక్తులకు అందజేశారు తరువాత భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ పూజా కార్యక్రమంలో ప్రధాన అర్చకులు మధు కుమారచార్యులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రహదారి భద్రత నియమాలు పాటించాలి..



**ఇల్లంతకుంట జనవరి: 11 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**ఇల్లంతకుంట మండల కేంద్రంలో వాహనదారులందరికీ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాన్ని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్లా జిల్లా రవాణా శాఖ అధికారి వి.లక్ష్మన్ ఆదేశాల మేరకు మోటారు వాహన తనిఖీ అధికారి జి.వంశీధర్ సహాయక మోటారు వాహన తనిఖీ అధికారి బి.రజనీదేవి,పృథ్వీరాజ్ వర్మ ఇల్లంతకుంట మండలము లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాహన తనకి అధికారి మాట్లాడుతూ పిల్లలు ప్రయానించే పాఠశాలలకు సంబందించిన పాఠశాల వాహనాల డ్రైవర్స్ కి రోడ్డు భద్రతా,ప్రయాణం,పిల్లల పట్ల జాగ్రత్త,గురించి పాఠశాల బస్సు ఆటో డ్రైవర్స్ కి ప్రయాణము లో జాగ్రత్తలు తెలిపారు. అదేవిదంగా రోడ్డు పై ప్రయానిస్తున్న ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తే కలుగు ఇబ్బందులు చట్టరిత్య తీసుకునే చర్యలకు గురించి తెలిపారు,అనంతరము ఇల్లంతకుంట తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సముస్త బస్సు స్టేషన్ నందు ప్రయాణికులను చేర వేసి ఆటోరిక్షా వారికీ తగు సూచనలు తెలిపారు. రోడ్డుపైన వాహనం నడుపు సమయములో చాల జాగ్రత్తగా నిదానముగా రోడ్డుపైన వెళ్లే ఇతర వాహనాలకు ఇబ్బంది కలుగకుండా ప్రయానికులను ఇంటికి చేరావేయాలని తెలిపారు,మద్యం సేవించి,మొబైల్ మాట్లాడుతూ,తోటి ప్రయానికులతో ముచ్చటిస్తూ డ్రైవర్ సీట్ ఇరు పక్కల ప్రయానికులను కూర్చోపెట్టు కోవద్దని,డ్రైవర్స్ యూనిఫార్మ్ ను తప్పనిసరిగా ధరించవల్సిందిగా లేని యెడల ఫైన్ వేయడం జరుగుతుందని ట్రాఫిక్ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు మోటారు వాహన తనిఖీ అధికారి జి.వంశీకృష్ణ,సహాయక మోటారు వాహన తనిఖీ అధికారి పృథ్వీరాజ్ వర్మ,కానిస్టేబుల్ ప్రశాంత్ హోమ్ గార్డ్ ఎల్లయ్య,ఆటో యూనియన్ అధ్యక్షులు పి.సాయిలు,ఇమ్రాన్,రవి,ఆర్టీసీ కంట్రోలర్ లక్ష్మీనారాయణ మండల ప్రజలు పాల్గొన్నారు.

## మన వార్త దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...



**వేములవాడ జనవరి 11 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

మన వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ప్రభుత్వ విప్ శాసనసభ్యులు అది శ్రీనివాస్ శనివారం రోజున ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వెలువడే ప్రతి విషయాలను ప్రజలకు చేరవేస్తూ నిత్యం ప్రజల కోసం నిరంతరం ప్రజాసేవలో ప్రజల పక్షానఉండే వారే జర్నలిస్ట్ లు అని అన్నారు. మనవార్త యజమాన్యానికి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు . ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు నాగుల రాము, పోతగంటి వెంకన్న,మన వార్త రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాపర్ దెబ్బేటి ప్రవీణ్ ,నందు రావు, జయరపు శ్రీధర్, నాగరాజు, కొమరవెల్లి సంతోష్, చేపూరి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## లక్షెట్టిపేట పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించండి



**లక్షెట్టిపేట జనవరి 11(మన వార్త రిపోర్టర్ మధు చారి)** పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని, అంబేద్కర్ చౌరస్తాలో ఆర్టీసీ బస్సులు నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టాలని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజు కోరారు. శనివారం అంబేద్కర్ యువజన సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఐ సతీష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. పట్టణంలో ప్రధాన కూడళ్ళయిన అంబేద్కర్ చౌరస్తా, గాంధీ చౌక్, పాత బస్టాండ్ ఏరియాల్లో నిత్యం వాహనాల రద్దీ కొనసాగుతుందని, వారసంతల రోజు ప్రజలు, వాహనాల రద్దీ మరీ ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ ట్రాఫిక్ ను నియంత్రించాలని కోరారు. భారీ వాహనాలు రోడ్డుపై నిలిపి లోడింగ్, అన్ లోడింగ్ చేయడంతో వాహన దారులకు ఇబ్బందిగా మారిందన్నారు. అంబేద్కర్ చౌరస్తాలో ఆర్టీసీ బస్సులు నడిరోడ్డుపై ఆగడం వల్ల వెనక నుండి వచ్చే వారికీ ఇబ్బందిగా ఉందన్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం భారీ ట్రాఫిక్ ఉంటుందని, వెంటనే ఆర్టీసీ బస్సులు దూరంగా ఆపాలని కోరారు. నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టాలని ఎస్ఐను కోరారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ.. నిబంధనల మేరకే వారసంత కొనసాగేలా చర్యలు చేపడుతామని, ఇద్దరు పోలీసులను నియమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దమ్మ నారాయణ, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చిప్పకుర్తి నారాయణ, జిల్లా నాయకులు మాలెం చిన్నన్న, సీనియర్ నాయకులు భూపెల్లి మల్లేష్, జక్కుల రాజలింగు, మినుముల జనార్ధన్, మండల గౌరవ సలహాదారు లింగంపల్లి వెంకటేష్, ఉపాధ్యక్షులు భైరం లింగన్న, వేల్పుల ప్రేమ్ సాగర్, మహేందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి రమేష్, ఉపాధ్యక్షులు లింగంపల్లి సుధాకర్, కండె మొగిలి, అడ్లూరి శివకుమార్, మంచాల కుమార్, చాతరాజు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పాస్ పోర్టు దొరుకుతే ఇవ్వగలరు...



**ఇల్లంతకుంట జనవరి: 11 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

ఇల్లంతకుంట మండలంలోని రామోజీపేట గ్రామానికి చెందిన బెజ్జంకి అశోక్ అనే వ్యక్తి పాస్ పోర్టు రెన్యువల్ గురించి రామోజీపేట నుండి ఇల్లంతకుంటకు వస్తుండగా ట్రావెల్స్ ఆఫీస్ కు వచ్చాక చూసుకునే సరికి పాస్ పోర్టు లేదని ఆందోళన చెంది వచ్చిన దారిలోనే మళ్లీ తిరిగి వెళ్లి చూసేసరికి ఎక్కడ దొరకలేదు ఇల్లంతకుంట మండల ప్రజలకు ఎవరికైనా పాస్ పోర్ట్ నెంబర్:(ఎల్ 5578326)దొరికినచో ఇవ్వగలరని కోరుచున్నాను. ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా చేశామని తెలియజేశారు. నా కుటుంబం గురించి నేను పొట్టకూడి కోసం విదేశీయులకు వెళ్లాలి ఎవరికైనా దొరికినచో దయతలిచి ఈ నెంబర్ కు కాల్ చేయగలరు 7337084864.

## లబ్ధిదారుల జాబితా తయారుచేయండి



**-ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీ,ఎస్...**

**ములుగు జనవరి 11 మనవార్త**

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను సమర్ధవంతంగా అమలు చేసేందుకు జాబితా తయారీ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల వంటి సంక్షేమ పథకాల అమలుపై సంబధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం, నిరుపేద కుటుంబాల అభివృద్ధి కోసం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల ప్యూరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. రైతు భరోసా పథకంలో అర్హులైన రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో సమీక్షించి, లబ్ధిదారుల పేర్లను జాబితాలో చేర్చాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించడానికి అవసరమైన జాబితాను సిద్ధం చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన నిరుపేదలకు ఇళ్లు కేటాయించే ప్రక్రియను కూడా వేగవంతం చేయాలన్నారు. ప్యూరిఫికేషన్ ప్రక్రియ 16వ తేదీ నుంచి ప్రారంభించి 20వ తేదీ నాటికి పూర్తిచేయాలన్నారు. 16వ నుండి 18వ తేదీ వరకు ఫీల్డ్ పనులు పూర్తి చేసి,19వ తేదీ నాటికి కార్యాలయంలో సమీక్ష జరిపి,తుది జాబితాను 20వ తేదీకి సమర్పించాలన్నారు. 21వ నుంచి 24వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించి,తుది జాబితా ఆధారంగా లబ్ధిదారులను ఖరారు చేయాలన్నారు. ప్రతి మండలాన్ని రెండు భాగాలుగా విభజించి, ప్రతి భాగానికి డిప్యూటీ తహసీల్దార్‌ను బాధ్యత వహించేలానియమించాలని సూచించారు. డిప్యూటీ తహసీల్దార్ తో పాటు సీనియర్ అసిస్టెంట్ లేదా జూనియర్ అసిస్టెంట్, ఒక కంప్యూటర్ ఆపరేటర్‌ను కూడా ఉంచుకుని డేటాను సక్రమంగా సమీక్షించి, సరైన పద్ధతిలో సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపి డి ఓ లు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, ఎంపి ఓలు, ఈ డి ఎం దేవేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే రైతుల అభివృద్ధికి పెద్ద పేట.పగిడేరు ధాన్యం కొనుగోలు

## కేంద్రం సందర్శించిన కొత్వాల రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 11 ( మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్.ప్రభుత్వపాలనలోనే రాష్ట్ర రైతాంగ అభివృద్ధికి పెద్ద పేట వేస్తున్నదని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పినపాక నియోజకవర్గం పరిధిలోని .పగిడేరు.లో డీసీఎంఎస్ .ద్వారా నిర్వహించబడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం కొత్వాల సందర్శించారు. తూకం వేయు విధానం, తూర్పార పట్టడం, లారీ ల ద్వారా ధాన్యం రవాణా విధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా .కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతుల శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీ చేపట్టి తిరిగి వారికి రుణాలు ఇస్తున్నదన్నారు. రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర చెల్లిస్తూ సన్నబియ్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్మిన వారికి క్వింటాలుకు 500 రూ/బోనస్ గా ఇస్తున్నదన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర ఇస్తూ దళారీల నుండి రైతులను కాపాడుతున్నదన్నారు. త్వరలోనే రైతు భరోసా 12 వేల రూపాయలు ఎకరానికి ఇవ్వనున్నదన్నారు. ఈ కార్యక్రమంలో పగిడేరు మాజీ సర్పంచ్ తాటి భిక్షం, పాల్వంచ కాంగ్రెస్ నాయకులు కొండం వెంకన్న, దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మన వార్త దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన డాక్టర్ చికోటి సంతోష్ కుమార్



**వేములవాడ జనవరి 11 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
మన వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను వేములవాడ మాతృశ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్ శనివారం రోజున ఆవిష్కరించారు. మనవార్త యజమాన్యానికి అభినందనలు తెలిపారు . ఈ కార్యక్రమంలో మన వార్త జిల్లా ఇన్చార్జ్ దెబ్బట్టి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షులుగా రాపెల్లి శ్రీధర్ నియమకం



**వేములవాడ జనవరి 11 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అధ్యకతనలో రానున్న మున్సిపల్ ఎన్నికల బలోపేతం లక్ష్యంగా వేములవాడ పట్టణం కు చెందిన బీజేపీ సీనియర్ నాయకులుగొ, డాక్టర్ రాపెల్లి శ్రీధర్ ను పట్టణ అధ్యక్షులు గా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ నాపై నమ్మకం తో ఇంత బాధ్యత ఉంచి నా నియామకానికి సహకరించిన గౌరవ పార్లమెంట్ సభ్యులు కేంద్ర మంత్రి బండి సంజయ్ కి , జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ కి చెన్నమనేని వికాస్ బాబు కి కుమ్మరి శంకర్ కి కృతజ్ఞతలు తెలియజేసారు, ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్,జిల్లా నాయకులు , అసెంబ్లీ కన్వీనర్ మార్తా సత్తయ్య,, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోలా కృష్ణ మూర్తి ఎస్ సి మోర్చా జిల్లా అధ్యక్షులు సంటి మహేష్ బండ మల్లేశం, వైబావ్ బాలరాజు పాల్గొన్నారు

## బీజేపీ మండల అధ్యక్షుడిగా భూమల్ల అనిల్ కుమార్ నియామకం



**ఇల్లంతకుంట జనవరి: 11 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
ఇల్లంతకుంట బీజేపీ మండల అధ్యక్షుడిగా కంది కట్కూర్ గ్రామానికి చెందిన భూమల్ల అనిల్ ఎన్నికయ్యారు.తన నియమకానికి కృషి చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల అంజన్న,బాస సత్యనారాయణ,జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి,జిల్లా నాయకులు వెంకట్ రెడ్డి,సాయిని మల్లేశం,గుజ్జ శ్రీనివాస్,మండల కన్వీనర్ దేశెట్టి శ్రీనివాస్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.బీజేపీ మండల అధ్యక్షుడిగా నన్ను ఏకగ్రీవంగా నియమించినందుకు నా వంతుగా మండల భారతీయ జనతా పార్టీ కోసం భూమల్ల అనిల్ అనే నేను పార్టీ కోసం కష్టపడి అందరికీ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సహాయ సహకారాలతో పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ తెలిపారు.

## మైనంపల్లి సేవా సమితి ఆర్గనైజర్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్



**-ఎం ఎస్ ఎస్ ఓ నాయకులు బుర్రుజ్జి కింది ప్రశాంత్ రెడ్డి....**
**గజ్వేల్ జనవరి 11(మన వార్త ప్రతినిధి జీ మురళి)**సిద్దిపేట జిల్లా గజ్వేల్ స్థానిక ఐఒసి దగ్గర్లో గల మైదానంలో మైనంపల్లి జన్మదినాన్ని పురస్కరించుకొని మైనంపల్లి సేవా సమితి ఆర్గనైజర్ ఎం ఎస్ ఎస్ ఓ నాయకులు బుర్రుజ్జి కింది ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడంతో దీనికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ చిట్కల్ మైపాల్ రెడ్డి హాజరై క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్రికెట్ టోర్నమెంటుకు సిద్దిపేట జిల్లా నుండి 30 జట్టులు పోటీలో పాల్గొంటున్నారు నాలుగు రోజులుగా జరుగుతాయి అనంతరం ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ క్రికెట్ అంటే క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు శారీర దృఢత్వం కలుగుతుందని యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి, గజ్వేల్ మండల అధ్యక్షులు బయ్యారం మల్లారెడ్డి, గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజిరెడ్డి ,మనోహరాబాద్ మండల అధ్యక్షులు మల్లారెడ్డి, పీసీసీ మైనార్టీ కార్యదర్శి ఇక్బాల్, గజ్వేల్ టౌన్ సేవల అధ్యక్షులు సయ్యద్ బాబా, రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ రాచకొండ, సిద్దిపేట యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనిల్ రెడ్డి, మన్నే కృపానందం, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, జగదేపూర్ మండల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ గుప్తా, గజ్వేల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాయిని తిరుపతి, నాయిని వెంకటేష్, గజ్వేల్ మైనార్టీ నాయకులు జానీ, గజ్వేల్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సమీర్, క్యాసారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కప్ప భాస్కర్, కొండల్ రెడ్డి ,ప్రేమ్ కుమార్, జాలిగామ మాజీ ఆంజనేయులు గౌడ్, భూషణ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు రాజు, కన్న యాదవ్, నరసింహులు, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాటుసార కు ఉపయోగించే24 క్వింటల బెల్లం పట్టుకున్నా కల్వకుర్తి పోలీసులు




కల్వకుర్తి పట్టణంలో పోలీసులుఈరోజు తెల్లవారుజామున 4:30 గంటలకు కల్వకుర్తి పెట్రోలింగ్ సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా జెపి నగర్ వద్ద అశోక్ లేలాండ్ వాహనంలో 24 కింటాల బెల్లం మరియు 40 కేజీల ఆలం తీసుకువెళ్తుండగా అనుమానంతో వాహనాన్ని మరియు దాని డ్రైవర్ మహమ్మద్ సోహెల్, జహీరాబాద్ కు చెందిన వ్యక్తి నేనావత్ మహేష్, ఉప్పునూతల మండల సంబంధించిన వ్యాపారి కలిసి అక్రమంగా నాటు సారా తయారు చేసే బెల్లాన్ని మరియు ఆలం ను రవాణా చేస్తుండగా స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము. ఎస్ఐ మాధవరెడ్డి కల్వకుర్తి.

## పరమేశ్వరి టివి ఎస్ లో బి ఎస్ 6 వాహనాలపై అవగాహన సదస్సు కోరుట్ల బస్టాండ్ లో ఉన్నటువంటి

### పాత షో రూమ్ లో కంపెనీ సంబంధిత ఎలాంటి సేవలు వర్తించవు మా కష్టమర్లు గమనించగలరు




**వేములవాడ జనవరి 11 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి పరమేశ్వరి టివి ఎస్ షో రూమ్ ప్రొప్రైటర్ మోటూరి మధు, మోటూరి ప్రవీణ్ వారి ఆధ్వర్యంలో టి వి ఎస్ కంపెనీ వారిచే నిర్వహించినటువంటి బి ఎస్ 6 వాహనాలపై అవగాహన సదస్సు కు వేములవాడ పట్టణంలో మరియు పరివాహక ప్రాంతంలో ఉన్నటువంటి ప్రైవేట్ గ్యారేజ్ యజమానులందరితో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మధు మాట్లాడుతూ కంపెనీ వారిచే నిర్వహించబడుతున్న ఈ అవగాహన సదస్సు ను గ్యారేజి యజమానులు సద్వినియోగం చేసుకోవాలని మికైన మాకైన కష్టమర్లె దేవుళ్ళు వాళ్ళకి టి వి ఎస్ వాహనాల ద్వారా ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండాలనేది కంపెనీ తాపత్రయం కాబట్టి ఈ ప్రైవేట్ గ్యారేజ్ ఓనర్స్ మీట్ పెట్టడం జరిగింది. ఇంకో ముఖ్యమైన విషయం కోరుట్ల బస్టాండ్ లో ఉన్నటువంటి పాత షో రూమ్ కంపెనీ తొలగించడం వల్లనే మాకు కంపెనీ వారు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ప్రైవేట్ గ్యారేజ్ అధ్యక్ష ఉపాధ్యక్షులు మరియు యజమానులు పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న అధ్యక్ష ఉపాధ్యక్షులకు షో రూమ్ నిర్వాహకులు మధు చిరు సన్మానం చేయడం జరిగింది. ఇట్టి అవగాహన సదస్సు కు తనవంతు కృషి గా గ్యారేజ్ యజమానులకు మాతృశ్రీ ఆసుపత్రి నిర్వాహకులు మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించి ఉచిత రక్త పరీక్ష, మధుమేహ పరీక్ష నిర్వహించడం జరిగింది. ఉచిత హెల్త్ క్యాంప్ కార్యక్రమానికి సహకరించిన ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ చికోటి సంతోష్ కి మోటూరి మధు చిరు సన్మానం చేయడం జరిగింది. బి ఎస్ 6 వాహనాలపై ఉన్నటువంటి సందేహాల ను అడిగి మరీ తెలుసుకున్న గ్యారేజ్ యజమానులు ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు పరమేశ్వరి టివి ఎస్ షో రూమ్ మధు కి గ్యారేజ్ అధ్యక్ష ఉపాధ్యక్షులు చిరు సన్మానం చేయడం జరిగింది. టివి ఎస్ కంపెనీ తరుపున గ్యారేజ్ నిర్వాహకులకు సలహాలు సూచనలు ఇచ్చినటువంటి అప్పాల రాజు కి షో రూమ్ తరుపున రాజరాజేశ్వరి స్వామి లడ్డు ప్రసాదం అందించి చిరు సన్మానం చేయడం జరిగింది. అవగాహన సదస్సు కి వచ్చిన గ్యారేజ్ నిర్వాహకులకు షోరూమ్ తరుపున భోజనం ఏర్పాటు చేసి చిరు కానుక ఇచ్చారు షో రూమ్ నిర్వాహకులు మధు, ప్రవీణ్ పిలవగానే వచ్చినటువంటి ప్రైవేట్ గ్యారేజ్ యజమానులకు వారు ధన్యవాదములు తెలిపారు.

## కిట్స్ వరంగల్ స్టాఫ్ బృందం సంక్రాంతి పండుగ'25 రంగోలి పోటీల వేడుకలు విజయవంతం గా నిర్వహించారు




**హసన్ పర్తి జనవరి 11(మనవార్తప్రతినిధి కొడెపాకశ్రీకాంత్):**ఈ సందర్భంగా ఫార్మర్ రాజ్యసభ ఎంపీ, కిట్స్ వరంగల్ ఛైర్మన్ కెప్టెన్ వి. ల క్ష్మీకాంతా రావు మరియు కిట్స్ వరంగల్ కోశాధికారి శ్రీ పి.నారాయణరెడ్డి %ఁ% హుస్నాబాద్ నియోజకవర్గ ఫార్మర్ ఎమ్మెల్యే మరియు కిట్స్ అడిషనల్ సెక్రెటరీ, శ్రీ వి. సతీష్ కుమార్ కిట్స్ వరంగల్ స్టాఫ్ క్లబ్ అధ్యాపక బృందంను %ఁ% ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ల ని రంగోలి పోటీల ప్రోగ్రాం నీ విజయ వంతం చేసినందుకు అభినందించారు %ఁ% సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.స్టాఫ్ క్లబ్, కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ %ఁ% సైన్స్ వరంగల్ (కిట్స్‌డబ్ల్యు) విద్యార్థులు మరియు అధ్యాపకుల ప్రయోజనం కోసం "రంగోలి పోటీలు" నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు. ఇది ఆధ్యాత్మిక నైపుణ్యాన్ని పెంపొందించడానికి మరియు విమర్శనాత్మక ఆలోచనను పెంపొందించడానికి సాంస్కృతిక పండుగ సంక్రాంతి-2025 సందర్భంగా నిర్వహించబడుతుంది. ఇది అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో జరిగింది. పండుగల ప్రాముఖ్యతను ఆయన తెలియజేశారు. సంక్రాంతి హిందూ దేవుడు విష్ణువు యొక్క చివరి అవతారం కల్కి యొక్క పుట్టుక మరియు రాకతో కూడా ముడిపడి ఉంది. సంక్రాంతిని ఆధ్యాత్మిక సాధన కోసం పరిగణిస్తారు మరియు తదనుగుణంగా, ప్రజలు నదులలో, ముఖ్యంగా గంగా, యమునా, గోదావరి, కృష్ణ మరియు కావేరిలలో పవిత్ర స్నానం చేస్తారు. మకర సంక్రాంతి కాస్మిక్ మరియు మానవ జ్యామితి యొక్క లోతైన అవగాహన పై ఆధారపడి ఉంటుంది. ఇది నువ్వుల స్వీట్లకు మరియు గాలిపటాల ఎగురవేయడానికి ప్రసిద్ధి చెందింది. కానీ శీతాకాలపు అయనాంతం యొక్క వేడుక అయిన ఈ పండుగలో ఇంకా భోగి, కనుమ చాలా ఉన్నాయి.ఈ కార్యక్రమంలో స్టాఫ్ క్లబ్ ప్రెసిడెంట్, డాక్టర్ కె. రాజా నరేంద ర్ రెడ్డి (సీఐ2ఆర్ఈ హెడ్), డాక్టర్ కె వేణు మాధవ్ డీన్ అకడమిక్ అఫైర్స్, ప్రొఫెసర్ బి రమాదేవి, జనరల్ సెక్రటరీ, డాక్టర్ చిరంజీవి, కోశాధికారి, డాక్టర్ కె. రాజేంద్ర ప్రసాద్, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, వెలిగంటి గౌతమి, రావూరి శ్వేత మరియు కె. సంతోష్ భార్గవి, అన్ని డీన్లు, అన్ని అధిపతులు, అధ్యాపకులు, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ పి ఆర్ ఓ డా. డి. ప్రభాకరా చారి మరియు స్టాఫ్ పాల్గొన్నారు.

## ఈ నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ది దారుల జాబితా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 11( వార్త ప్రతినిధి)**తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల కోసం చేసిన దరఖాస్తుల్లో ఏమైనా తప్పులు చోటుచేసుకున్నాయా, లేదా పొరపాటున తప్పు సమాచారం ఎంటర్ చేశారా అనే అంశాలను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఈ క్రమంలో క్షేత్రస్థాయిలో "సూపర్ చెక్" పేరిట సర్వే నిర్వహిస్తున్నారు.ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజా పాలన కింద దరఖాస్తులను స్వీకరించారు. అలాగే, ప్రభుత్వం అందుబాటులో ఉంచిన యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తులను స్వీకరించింది. ఇప్పటివరకు 80,54,554 దరఖాస్తులు అందాయని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. గ్రామాలు, మున్సిపాలిటీల స్థాయిలో దరఖాస్తులను క్రాస్ చెక్ చేస్తున్నారు.సర్వేప్రక్రియ:ఇంటింటికీ వెళ్లి దరఖాస్తుల వివరాలను సేకరించే ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటి వరకు 68,57,216 దరఖాస్తులను యాప్ ద్వారా సేకరించామని అధికారులు వెల్లడించారు. సర్వే పూర్తయిన తరువాత, దరఖాస్తులను మరోసారి పరిశీలించి తుది జాబితాను సిద్ధం చేయనున్నారు.ఇంతలో, 4 లక్షల దరఖాస్తులను హౌసింగ్ శాఖ సంబంధిత మండల, మున్సిపల్ అధికారులకు పంపించింది.ఈదరఖాస్తుదారుల ఇళ్లను స్వయంగా సందర్శించి, వివరాలను క్రాస్ చెక్ చేస్తారు.తప్పులపై చర్యలు:ఇందిరమ్మ యాప్‌లో నమోదు చేసిన వివరాలు సక్రమంగా ఉన్నాయా, తప్పుడు సమాచారం ఇచ్చారా అనే విషయాలను అధికారులు పరిశీలిస్తున్నారు. తప్పుడు సమాచారం అందించినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేసింది..లబ్ధిదారుల ఎంపిక:గ్రామ సభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. జనవరి 10న నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్లతో పాటు రైతు భరోసాకు సంబంధించిన అంశాలపై స్పష్టత ఇచ్చారు. వ్యవసాయానికి అనువైన భూముల వివరాలను గ్రామ సభల్లో ప్రకటించాలని సూచించారు.ఇందిరమ్మ కమిటీల ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంది. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులు ఇందిరమ్మ కమిటీలకు ఆమోదం తెలిపారు. జనవరి చివరి నాటికి తుది లబ్ధిదారుల జాబితాను విడుదల చేయనున్నట్లు సమాచారం.

## కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే..



**హుజురాబాద్,జనవరి 11( మన వార్త ప్రతినిధి)**:హుజురాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో హుజురాబాద్ మండలం మరియు పట్టణ 169 కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు ప్రతి ఒక్క లబ్ధిదారునికి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అందించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ 169 మంది లబ్ధిదారులకి తులం బంగారం కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. తులం బంగారం ఇస్తా అని మోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పి మోసం చేస్తున్నారు. మా హుజురాబాద్ నియోజకవర్గం రైతులకు సాగునీటి కోసం కాలువ నీళ్లు రావాలని డిమాండ్ చేశారు.రేవంత్ రెడ్డి నిన్ను ప్రశ్నిస్తే మాపై అక్రమ కేసులా అని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలు అమలు చేసే వరకు ప్రజల కోసం మేము ప్రశ్నిస్తూనే ఉంటాం అని అన్నారు.తెలంగాణ ప్రజల తరపున ఆరు గ్యారెంటీల గురించి ప్రశ్నిస్తుంటే, నాపై అక్రమ కేసులు వేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోకుండా,రైతులకు ఆగస్టు 15 లోపు రూ. 2 లక్షల ఋణమాఫీ చేస్తామన్నారు.రైతులకు ఎకరానికి రూ. 15,000 ఇచ్చే "రైతు భరోసా" ఏది,కళ్యాణలక్ష్మి తులం బంగారం అని చెప్పిన బంగారు మాటలు ఎక్కడికి పోయాయి.వృద్ధులకు రూ. 4,000 పించన్ ఏమైంది,వికలాంగులకు 6,000 పించన్ హామీ ఏమైంది,చేయూత పథకం పేరుతో చెప్పిన 2 లక్షల ఉద్యోగాలు ఎక్కడ,దళితబంధు కింద ప్రతి దళితుడికి రూ. 12 లక్షలు ఇస్తామని మాటలు చెబుతూనే ఉన్నారు.ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇల్లు కట్టిస్తామన్న హామీ కేవలం గాలి మాటలు.390 కి పైగా నిరసనలు వెలువడ్డాయి.300 కన్న ఎక్కువ మంది కుక్కల దాడులకు బలయ్యారు. 1085 మంది విద్యార్థులు ఆహార విషపూతకు గురై ఆసుపత్రుల్లో చేరారు.ఇన్ని ఘటనలకు గురైన బాధితులను ఒక్కసారి అయినా కలిసారా, వారి గోడు విన్నారా అని ప్రశ్నించారు.ఆరు గ్యారంటీల పేరుతో లెక్కలు చెప్పడం కాదు రేవంత్ రెడ్డి , ప్రజల గుండెల్లో నిలవడం నేర్చుకో అని హితవు పలికారు.నువ్వు ఎన్ని కేసులు పెట్టిన నువ్వు ఎన్ని ఇబ్బందులు పెట్టిన ప్రజల కోసం ప్రశ్నిస్తూనే ఉంటాం కొట్లాడుతూనే ఉంటాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మునిసిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ ఎడవల్లి కొండల్ రెడ్డి, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, హుజురాబాద్ మాజీ జెడ్పిటిసి బక్కారెడ్డి, హుజురాబాద్ హుజురాబాద్ మునిసిపల్ వైస్ చైర్మన్ కొలిపాక నిర్మల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రాణి సురేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ బండి రమేష్, హుజురాబాద్ పట్టణ కౌన్సిలర్లు రమాదేవి, సుశీల, తపతిర్మల్, ఆపరాజ ముత్యం రాజు, రమేష్, కిషన్ రెడ్డి,కుమార్ ,పూర్ణచందర్ హుజురాబాద్ మండల నాయకులు మాజీ సర్పంచులు ప్రతాపరెడ్డి, కిరణ్, కొండల్ రెడ్డి, వెంకటేష్, సతీష్, శ్రీనివాస్ నాయకులు తదితరులు, పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా విద్యాదానం గొప్పది ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్. జనవరి 11. మన వార్త ప్రతినిధి :** అన్ని దానాల కన్నా విద్యాదానం గొప్పదిమని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ని వారి క్యాంపు కార్యాలయంలో కలిసి విద్యా నిధికి 4,95,211/- చెక్కులను విద్యా నిధి దాతలతో కలిసి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ నాకు రాజకీయ బిక్ష పెట్టి ఎమ్మెల్యే గా గెలిపించుకుందని అందుకు ఈ మహబూబ్ నగర్ రుణం తీర్చుకొనేందుకు , విద్యా నిధి కి తన నెల జీతం నుంచి ఒక లక్ష రూపాయల చెక్కును కలెక్టర్ కి అందజేయడం జరిగిందన్నారు. మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్ గా అభివృద్ధి చేయుటకు మాతో కలిసి వస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని ఆయన చెప్పారు. ఎందరినో ఆదరించిన ఈ మహబూబ్ నగర్ కు సేవ చేసుకునే అవకాశం ఇప్పుడు వచ్చిందని, ఎందరినో ఈ నేల ఆదరించి అక్కున చేర్చుకుందని, ఇక్కడ వచ్చి ఉన్నత స్థితికి చేరుకున్న వ్యాపార వేత్తలు, డాక్టర్లు , ఇంజనీర్లు మరియు ఏ రంగంలోనైనా అభివృద్ధి చెందిన వారు ఈ విద్యా నిధి కి చేయూత నిచ్చి పేద విద్యార్థులకు విద్యా దానం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మీరు విద్యా నిధి కి ఇచ్చే ప్రతి రూపాయి పేద పిల్లల విద్యకు, ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ఖర్చు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఒక యజ్ఞం లా చేపట్టితే ఈరోజు నాతోపాటు పది మంది కలిసి వచ్చారని, రేపు వందమంది , వేయి మంది కలిసి వస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి పాఠశాలలో, కళాశాలలో ఉన్న పూర్వ విద్యార్థుల ద్వారా కూడా ఎంతో కొంత ఈ విద్యా నిధి కి విరాళాలు ఇవ్వాలని ఆయన సూచించారు. శనివారం విద్యా నిధి కి విరాళాలు ఇచ్చిన దాతలు రిషి కళాశాల నుంచి రెండు లక్షల రూపాయలు, కౌన్సిలర్ చలువ గాలి శ్రీనివాస్ రాజు 50 వేలు, లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ సుందరీకరణ కమిటీ అధ్యక్షులు పోల శ్రీనివాస్ 51 వేలు, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ 51, వేలు, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత 25 వేలు , తెలంగాణ ఉద్యమకారుడు దోమ పరమేశ్వర్ 11 వేల 111 , రంగినేని మన్మోహన్ 2 వేల 100,, చందులాల్ 5 వేలు విరాళం అందించారని వీరందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో కుడారై పూజలు



**జమ్మికుంట, జనవరి 11( మన వార్త ప్రతినిధి):** ధనుర్మాస మహోత్సవంలో భాగంగా జమ్మికుంట పట్టణంలోని వెంకటాద్రి నగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాలలో 27 వ రోజు స్వామివారికి నైవేద్య సమర్పణ కుడారై మహోత్సవం వైభవంగా నిర్వహించారు. తెల్లవారు ఝామునే భక్తులు దేవాలయానికి చేరుకొని పాయసాన్ని భక్తులు స్వామివారికి నివేదన చేశారు. అర్చకుల మంత్రోచ్చారణ తో స్వామివారికి,అమ్మవారికి అష్టోత్తర శతనామావళి ప్రత్యేక పూజలు చేశారు. పాయస పాత్రలను భక్తులకు పంపిణీ చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో స్వామివారికి,అమ్మవారికి ప్రత్యేక పూజలు అచరిస్తున్నారని ప్రధాన ఆచార్యులు తెలిపారు. స్వామివారికి అండాలమ్మ అన్నంతో చేసిన పాయసాన్ని నైవేద్యంగా సమర్పించారని, అనాటినుండి సంక్రాంతికి నోములు చేసుకోవడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమములో దేవాలయ కమిటీ అధ్యక్షులు జితేందర్, సభ్యులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు గా కొలకాని రాజు..



**జమ్మికుంట, జనవరి 11( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట బిజెపి పార్టీ పట్టణ నూతన అధ్యక్షుడిగా కొలకాని రాజు నియమితులయ్యారు. ఈ సందర్భంగా పార్టి నాయకులు పట్టణంలోని గాంధీ చౌరస్తా లో స్వీట్లు పంపిణీ చేసి, అంబేద్కర్ చౌరస్తా లో బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. రాజు ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో పట్టణ అధ్యక్షులు గా అవకాశం కల్పించిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణ రెడ్డి కి, జమ్మికుంట బూత్ అధ్యక్షులందరికీ, సినియర్ నాయకులందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్, పొనగంటి రవి, ఉడుగుల మహేందర్, దోంతుల రాజ్ కుమార్, మేడిపల్లి రమేష్,రావుల మహేందర్, ప్రశాంత్, అఖిల్, ప్రవీణ్, ఇటుకాల స్వరూప, నిరుపరాణి తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థాన ధర్మకర్తలలో నాయి బ్రాహ్మణులకు అవకాశం కల్పించాలి..



**-మండల గౌరవ అధ్యక్షుడు మురహరి రాజు...**

**ఇల్లందకుంట, జనవరి11 ( మన వార్త ప్రతినిధి):** ఇల్లందకుంట మండల కేంద్రంలోని అపర ఆయోధ్య శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో నూతన రేనివేషన్ కమిటీ ధర్మకర్తలలో నాయి బ్రాహ్మణులకు అవకాశం కల్పించాలని ఇల్లందకుంట మండల గౌరవ అధ్యక్షుడు మురహరి రాజు కోరారు. ఇల్లందకుంట మండల కేంద్రంలో నాయి బ్రాహ్మణుల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నాయి బ్రాహ్మణ కులస్థులను చిన్న చూపు చూసి ఏలాంటి నామినేటెడ్ పోస్టులు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన లోనైనా నాయి బ్రాహ్మణుల కులస్తులకు నామినేట్ పోస్టులు ఇచ్చి సముచిత స్థానం కల్పించాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ని కోరారు..అపర ఆయోధ్య శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో నూతన రేనివేషన్ కమిటీ ధర్మకర్తలలో నాయి బ్రాహ్మణులకు ఇల్లందకుంట మండలం నుండి అవకాశం కల్పించాలని కోరారు.. ఇదే విషయమై మండల నాయి బ్రాహ్మణ కులస్తులకు ఇల్లందకుంట దేవస్థాన ధర్మకర్తల లో తప్పక స్థానం కల్పించాలని నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ ని కోరేందుకు ఏకగ్రీవ తీర్మానం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు విజయగిరి మహేష్, ప్రధాన కార్యదర్శి జంపాల రితీష్,కొత్వాల తిరుపతి, మురహరి అనిల్, భాస్కర్, రమేష్, అర్జున్, నరేందర్, రాజయ్య, ప్రశాంత్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## చుక్కాపూర్ లో సిపిఎల్ ప్రీమియర్-3 లీగ్ క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి




**జనవరి 11 మన వార్త ప్రతినిధి** రంగారెడ్డి జిల్లాలోని తలకొండపల్లి మండలానికి చెందిన చుక్కాపూర్ గ్రామంలో సంక్రాంతి పండగ సందర్భంగా సిపిఎల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల ప్రారంభోత్సవానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై దాతలు ఆర్ఎన్ఆర్ డెవలపర్స్ పార్ట్నర్స్ ఏమిరెడ్డి పాండురంగారెడ్డి, గౌరీ జువెలర్స్ ఎండి ఏమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాకం.వెంకట్ నర్సు, మాకం నరసింహులతో కలిసి క్రికెట్ టోర్నమెంట్ను ఘనంగా ప్రారంభించారు. అనంతరం దాతల సహకారంతో సమకూర్చిన టీ షర్టు, బ్యాట్లు, బాల్స్ తదితర మెటీరియల్ క్రీడాకారులకు ఎమ్మెల్యే అందజేశారు. అంతకుముందు దాతల సహకారంతో ప్రాథమిక పాఠశాలలో సుమారు 1.50 వేల రూపాయలతో చిన్నపిల్లల వ్యాయామం కోసం ఏర్పాటు చేసిన మెటీరియల్ ఎమ్మెల్యే చేతల మీదుగా ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఉన్నత పాఠశాలలోని శిథిలావస్థకు చేరుకున్న పాఠశాల గదులను స్థానిక ప్రధానోపాధ్యాయుడు రామనాథంతో కలిసి పరిశీలించారు. నూతన స్కూల్ బిల్డింగ్ నిర్మాణం కోసం నిధులు కేటాయించే విధంగా చూస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో క్రీడాకారులను ఉద్దేశించి ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ క్రీడలతోనే మానసిక ఉల్లాసం మరియు స్నేహభావం పెరుగుతుందని, క్రీడల్లో పాల్గొనడం వల్ల క్రమశిక్షణతో పాటు ఐకమత్యం కూడా తోడవుతుందని సూచించారు. క్రీడాకారుల కోసం గ్రామస్తులు కోరిక మేరకు ప్రభుత్వ భూములు ఉంటే గుర్తించి క్రీడా ప్రాంగణంగా కేటాయించే విధంగా ప్రత్యేక చొరవ తీసుకుంటానని ఎమ్మెల్యే కసిరెడ్డి క్రీడాకారులకు, గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు ఆయిల్ శ్రీనివాస్ గౌడ్, ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూర్ ప్రభాకర్ రెడ్డి, డిసిసి మోహన్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, డైరెక్టర్లు అంజయ్య గుప్తా, అజీమ్, చుక్కాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏర్వ రాజలింగం,నాయకులు ఏమిరెడ్డి రంగారెడ్డి, మధుసూదన్ రెడ్డి, పెంటా రెడ్డి, పాండు రెడ్డి, రవీందర్ యాదవ్, చెన్నకేశవులు, దాసరి యాదయ్య, దాసరి కిష్టమ్మ, శంకర్ నాయక్, కాలూరు నరసింహ, కాగుల కుమార్ యాదవ్, ప్రెస్ రిపోర్టర్ చంద్రకుమార్, వెంకటేశ్వర శర్మ, స్థల దాతలు మాకం వీరేశలింగం, జక్కు శ్రీనివాస్ రెడ్డి,క్రికెట్ ఆర్గనైజర్ కాగుల శేఖర్, ఎండి తాహిర్,కొప్పు మల్లేష్,గొసుల లక్ష్మణ్, ఎండి శంషుద్దీన్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా పీజీ ర్యాంక్ సాధించిన కోషిక పవన్ ను సన్మానించిన ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్



**జనవరి 11 మనవార్త ప్రతినిధి** ఆల్ ఇండియాలో పోస్ట్ గ్రాడ్యుయేట్ లో 29 వేల ర్యాంకు సాధించిన కద్తాల్ గ్రామానికి చెందిన కోషిక జంగయ్య అరుణ దంపతుల కుమారుడు కోషిక పవన్ ను లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కద్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ ఘనంగా సన్మానించారు. ఆల్ ఇండియా పీజీలో 29వేల ర్యాంకు సాధించి ఖమ్మం జిల్లాలోని మమతా మెడికల్ కాలేజీలో సీటు సంపాదించుకున్నందుకు పవన్ ను అభినందించారు. పవన్ ర్యాంకు సాధించడం వెనకాల తల్లిదండ్రుల అపార కృషి ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ డైరెక్టర్ జోగు వీరయ్య సేవ్య నాయక్ కోటియా టిక్ లాల్ నరేందర్ శంకర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాతృశ్రీ హాస్పిటల్ వారి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణబి...



**వేములవాడ జనవరి 11 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** వేములవాడ పట్టణంలోని మాతృశ్రీ హాస్పిటల్ నూతన సంవత్సర క్యాలెండర్ ను శనివారం పట్టణ పుర ప్రముఖుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆస్పత్రి వైద్యులు డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలో అధునాతన సౌకర్యాలతో ఏర్పాటు చేసిన మాతృశ్రీ వైద్య సేవలు మారుమూల ప్రజలకు అందాలనే ఉద్దేశంతో ప్రజలకు ఉపయోగపడే వినూత్న కార్యక్రమాలు ఆస్పత్రిలో చేపడుతున్నట్లు అయన వివరించారు. ఇటువలి కాలంలో హాస్పిటల్లో ఉచిత గుండె వైద్య శిబిరం ప్రతి నెలలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రి వైద్య సేవలను ప్రజలందరూ ఉపయోగించుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని సూచించారు. నూతన సంవత్సరంలో కొత్త క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలందరికీ భోగి సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పుర ప్రముఖులు, ఆస్పత్రి వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

## భద్రత మనందరి బాధ్యత..

**-పట్టణ సిఐ రవి...**




**జమ్మికుంట, జనవరి 11( మన వార్త ప్రతినిధి):** రోడ్డు భద్రతా మాసోత్సవం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని పురస్కరించుకొని జమ్మికుంట పట్టణ సీఐ వరంగంటి రవి స్థానిక బస్టాండ్ ఆవరణలో రోడ్డు భద్రత మాసోత్సవ కార్యక్రమం నిర్వహించి పలు సూచనలు చేశారు. పట్టణంలో గల ఆటోరిక్షా, ట్రాక్టర్ సరుకు రవాణా వాహనాల ఒనర్స్ డ్రైవర్స్ కి ప్రయాణము లో తీసుకోవాల్సిన మెలుకువలు బాధ్యతల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలి, పద్దెనిమిది సంవత్సరాలు నిండి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉన్న వారు మాత్రమే వాహనం నడపాలని, ఫోర్ వీలర్ నడుపే సమయములో కారులో ఉన్న వారందరు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు, సరుకు రావాణవాహనాలు అధికాలోడు వేయకూడదు మద్యం తాగి ఎలాంటి వాహనాన్ని నడుపావద్దని మనకోసం మనము ఇంటికి క్షేమంగా రావాలని ఇంటివద్ద కుటుంబ సభ్యులు ఎదిరిచుస్తారని మరిచిపోవద్దని తెలిపారు. వాహనానికి సంబందించిన పత్రాలు భీమా పన్ను, ఫిట్నెస్ పర్మిట్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పని సరిగా వాహనం నడుపు సమయములో వాహనములో వెంటపెట్టుకోవాలని లేని యెడల చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో ఆటో డ్రైవర్లు, ఓనర్లు, వాహన చోదకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజును సన్మానించిన పసునూటి శివనగరాజు...



**జమ్మికుంట, జనవరి 11( మన వార్త ప్రతినిధి):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట బిజెపి పార్టీ పట్టణ నూతన అధ్యక్షుడిగా కొలకాని రాజు ఎన్నికవ్వడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టి నాయకులు పసునూటి శివనగరాజు నూతన అధ్యక్షుడైన రాజు ను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శివనగరాజు మాట్లాడుతూ కొలకాని రాజు ప్రజల సమస్యల పరిష్కారానికై నిరంతరం పోరాడే వ్యక్తి అని అన్నారు. రానున్న రోజులలో మరిన్ని పదవులు చేపట్టాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలి..

**జమ్మికుంట, జనవరి 11( మన వార్త ప్రతినిధి):** హుజూరాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ కేంద్రం లో ఓ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం కౌశిక్ రెడ్డిపైన దాదాపు 30 కేసులు తప్పుడు కేసులు నమోదు చేశారని అసత్య ఆరోపణలు చేశాడని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షులు మొలుగూరి సదయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో పాడి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉండగా ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ ను పేలుస్తానని అనగా ఆరోజు తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో కేసులు నమోదు చేయడం జరిగిందని గుర్తు చేశారు. పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ శాసనసభ్యులుగా ఎన్నికల ప్రచారంలో నియమాలు ఉల్లంఘించినందుకు మరియు శాసనసభ్యులుగా గెలిచిన తర్వాత ఒక శాసనసభ్యులు మాట్లాడే విధంగా కాకుండా అన్ పార్లమెంట్ విధానాన్ని ప్రభుత్వాన్ని,ప్రవర్తన పైననే కేసులు నమోదు అయ్యాయని చెప్పారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు మిమ్మల్ని గెలిపించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కొరకు పాటుపడేలా ప్రవర్తించాలని అన్నారు . కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పదని చెప్పడం జరిగింది. పాడి కౌశిక్ రెడ్డి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పైన తప్పుడు ఆరోపణలు చేసిన పాడికౌశిక్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.